# Hubof Brassware,thePrideofPembarthi
## Jangaondistrict,TelanganaState,India

**Prof.Er.VedakumarManikonda, Chairman, Deccan Heritage Academy, Ln. DhananjaihaandLandscapeArchitectShri.RamRajalongwithothersocialworkersvisitedo n8.10.2023Pemberti village on the occasion of recognition of Pemberti and Chandlapurvillages of Siddipet in Janagama district as the best rural tourism villages by the NodalAgency of Rural Tourism Center under Ministry of Tourism in September, 2023 and mettheartistsanddiscussedabouttheartsanditsfutureandfelicitatedtheartists.**

**Deccan Heritage Academy is trying to promote endangered ancient arts and artists andbring them into the limelight and also makes proposals to the government to providethemwithproperfinancialsupportand encouragement.**

**Appealing the State Government tosupport the artisans to create better art forms,protect the art by providing infrastructure tothe artists, thus the art and Pembarthivillage will be place it on the tourism map. Along with the Government, People alsoshouldcomeforwardtopromotetheseartsbyusheringintherevivalofarts.**



**AbouttheCraft:**PembarthiMetalCraftisapopularmetalhandicraft madeinPembarthivillageofJanagaondistrict,Telangana.

The intricate sheet metal brass engravings and artifacts madehere can be traced back to more than 800 years. The region haswitnessedgloryduringtheeraofKakatiyadynastyinthemedieval period.Thisartbecameextinctduetolackofpopularity. Later during the period of NizamNawab, this art wasgivenlifeduetothenoblepatronageofthisart.
Pembarthi has a rich history of outstanding workmanship of theMetal workers,renowned for their rare skills and theCraft is atestament to the skill and creativity of the Vishwakarmas andtheir long-standinglegacy.

in this form of metal sculpture.It is also known popularly as the Pembarthi Brasswarebecomesynonymous with Telangana's artistic heritage.Vishwakarmas are only 20 percent while therest are Mudiraj, Kummari, Rajaka, Turaka, Mala-Madiga, Gauda, Kuruma and other castesengagedinmakingthesearts.





Sincemostoftheancienttemplesin Telanganaregionwerebuil tunderthepatronageoftheKakatiyarulers,thesetemplesbear thesignaturestyleofPembarthicraftsmen.Thevillageisfamo usworldwideforitsbrassware, artifacts, metal tools and everyday items, thevillageextensivelymanufacturesstatues,sculptures,temp lepooja,utilityitems,templeutsavas,vigaras,householditems ,containers,decorativeitems,wallhangings, panels and castings using copper alloys suchasbrass andbronze.

The craft form has received the prestigious GeographicalIndication, which is indeed an honour for the craft.
Thebrasswareofthisruralhamletisconsideredidealforgiftin gassouvenirs,mementosandmemorabiliaetc.America, Germany, Belgium and Japan are importing theartproductsmadehere.Pembartiartistsusedtomakefigur esaccordingtothetastesof the Nawaband officials.

**Significance:**Pembarthi Metal Craft unique is the fact that it is carved by hand on ten-gaugemetalsheets,.PembartiArtForms,Culturaltraditions,rituals,homedecoritems,templearts,etc.. are made by artisans with skill and no machine or dye is used in its making.The process ishighlylabor-intensiveandrequiresgreatexpertise.Drawingasketchonpaperandthenembossing it on a brass metal sheet fixed on lakka is a skill that is mastered by the artisans overyearsofpractice

In 1974, the logo of the World Telugu Conference, mainly created by them, appeared proudly onthe world stage. Even today, the police are awarded with the design. The fame toranam, whichstoodinfrontofallthefamousplaceslikekakatiyamedicalcollege,nationalinstituteoftechnology ,kakatiyauniversity,collectorate,districtboundariesandotherfametowersandwelcomedeveryone,b ecameapartoftheofficialemblemoftheTelanganagovernment.















ఆంధ్రప్రభ

# జ్ఞాపిక అనగానే గుర్తొచ్చేవి పెంబర్తి మెమెంటోలు



కళాకారులను సన్మానిస్తున్న వేద కుమార్


**రవీంద్ర భారతి, అక్టోబర్ 8(ప్రభ న్యూస్) :** పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణ పర్యాటక కేంద్ర నోడల్ ఏజెన్సీ సెప్టెంబర్ 2023 లో జనగామ జిల్లాలోని పెంబర్తి, సిద్దిపేటలోని చంద్లాపూర్ గ్రామాలను ఉత్తమ గ్రామీణ పర్యాటక గ్రామాలుగా గుర్తించి న సందర్భంగా ఆదివారం ఛైర్మన్, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్ మణికొండ, ఎల్ ఎన్ ధనంజయ్య, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ రామ్ రాజ్ తదితర సామాజిక కార్యకర్తలతో పెంబర్తి గ్రామాన్ని సందర్శించారు. కళాకారులను కలుసుకుని కళలు వాటి గురించి చర్చించి కళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ వంశ కాలం నుంచి పెంబర్తి హస్తకళలు, లోహపు పనులకు ప్రసిద్ధి చెందిందన్నారు. కంచు కళా వైభవానికి పుట్టినిల్లయిన వరంగల్ జిల్లా జనగాం మండలానికి చెందిన పెంబర్తి గ్రామానికి గొప్ప కళా ఖండాలుగా ప్రపంచ పటంలో సుస్థిరమైన పేరు ప్రతిష్ట ఉందని, పెంబర్తి కళారూపాలు సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, గృహ అలంకరణ వస్తువులను- గుడి, బడి మొదలైన అనేక హస్త కళారూపాలను కళాకారులు చేతి నైపుణ్యంతో తయారు చేస్తారని, ఈ గ్రామంలో ఇత్తడి, కంచు వంటి రాగి మిశ్రమాలను ఉపయోగించి విగ్రహాలు, శిల్పాలు, కాస్టింగ్లను విస్తృతంగా తయారు చేస్తారన్నారు. నిజాం నవాబు కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించడంతో ఈ కళకు జీవం పోసిందని,పెంబర్తి హస్తకళాకారులు తయారుచేస్తున్న షీల్డ్స్, మెమెంటోలు,వస్తువులకు ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన కళాత్మక వస్తువులను అమెరికా, జర్మనీ, బెల్జియం, జపాన్ దేశాలు దిగుమతి చేసుకుంటున్నా యని,విశ్వకర్మలు కేవలం 20 శాతం మంది ఉండగా మిగతా వారు ముదిరాజ్, కుమ్మరి, రజక, తురక, మాల, మాదిగ, గౌడ, కురుమ తదితర కులాల వారు ఈ కళల తయారీలో నిమగ్నమయ్యారని వెల్లడించారు.దక్కన్ హెరిటేజ్ అకాడమీ అతరించించి పోతున్న ప్రాచీన కళలను, కళాకారులను ప్రోత్సహించి వారిని వెలుగులోకి తీసుకు రావాడానికి ప్రయత్నం చేస్తూ వారికి సరియైన ఆర్థిక సహకారం,ప్రోత్సహాన్ని అందించడానికి ప్రభుత్వానికి కూడా ప్రతిపాదనలు చేస్తూందని వివరించారు.

09/10/2023 | Hyderabad District | Page : 14
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# పెంబర్తి కళాకారులను ప్రోత్సహించాలి

- దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్



**సాక్షి, హైదరాబాద్:** మనకంటూ ప్రత్యేకమైన హస్తకళలను అంతరించిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్ అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పెంబర్తి హస్తకళలలాంటివి భావితరాలకూ అందుబాటులో ఉండాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఉత్తమ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా పురస్కారం పొందిన జనగామ జిల్లా పెంబర్తి గ్రామాన్ని ఆయన సామాజిక కార్యకర్త ధనంజయ్య, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ శ్రీరామ్‌రాజ్ తదితరులతో కలిసి ఆదివారం సందర్శించారు. ఇత్తడి, కంచు మిశ్రమాలతో అద్భుత కళారూపాలను అలవోకగా రూపొందిస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కళాకారులను కలిసి వేదకుమార్ అభినందనలు తెలిపారు. కొందరు కళాకారులను సన్మానించారు. ఇక ముందు కూడా ఆ కళారూపాలను ప్రపంచానికి అందించాలని, అద్భుత కళను అంతరించకుండా చూడాలని వారికి సూచించారు. ఇందుకు కళాకారులకు ప్రోత్సాహం, సహకారం అవసరమని, అందుకు ప్రభుత్వం కూడా ముందుకొచ్చి వారికి సాయం చేయాలని వారు కోరారు. ప్రజలు ఆ కళాఖండాలను కొనటం ద్వారా వారి ఇళ్లకు ఓ ప్రత్యేకత తెచ్చుకున్నట్లు, కళాకారులను ఆదరించినట్టూ అవుతుందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా భావించే ఈ అద్భుత కళ అంతరించకుండా, ఆ కుటుంబాల తదుపరి తరాలు కూడా వాటిని జీవనోపాధిగా చేసుకోగలిగేలా ప్రజలు ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరముందని తెలిపారు.

09/10/2023 | Warangal(Warangal Main) | Page : 7
Source : https://epaper.sakshi.com/

వార్త

# పెంబర్తి, చంద్లాపూర్‌లో పర్యటించిన దక్కన్ హెరిటేజ్ అకాడమి ప్రతినిధులు

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణ పర్యాటక కేంద్రం నోడల్ ఏజెన్సీ జనగామా జిల్లా పెంబర్తి, సిద్దిపేటలోని చంద్లాపూర్ గ్రామాలను ఉత్తమ గ్రామీణ పర్యాటక గ్రామాలుగా గుర్తించిన సందర్భంగా ఆదివారం దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ డైరెక్టర్ రె.ప్రభాకర్, ప్రొ.వేదకుమార్, ధనంజయ్య, ల్యాండ్‌స్కేప్ అర్కిటెక్ రామ్‌రాజ్ తధితరులు సామాజిక కార్యకర్తలతో కలిసి పెంబర్తి గ్రామాలను సందర్శించి కళాకారులను కలుసుకొని కళలు, వాటి గురించి చర్చించి కళాకారులను సత్కరించారు. కాకతీయ వంశ కాలం నుంచి పెంబర్తి హస్తకళలు, లోహపు పనులకు ప్రసిద్ధి చెందింది. పెంబర్తి గ్రామానికి గొప్ప కళాఖండాలుగా ప్రపంచపటంలో సుస్థిర స్థానం కలిగి వుంది. గృహాఅలంకరణ వస్తువులను.. గుడి, బడి మొదలగు అనేక హస్తకళా రూపాలను చేతి నైపుణ్యంతో తయారు చేస్తారు. నాజాం నవాబు కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించడం ఈ కళకు జీవం పోసింది. పెంబర్తి హస్తకళాకారులు తయారుచేసిన షీల్డ్స్, మెమెంటోలు ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఇలాంటి వస్తువులను తయారు చేసే కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని వారు కోరారు.

Date: 09/10/2023, Edition: Hyderabad(Hyderabad Main), Page: 6
Source : https://epaper.vaartha.com/

# పెంబర్తి జ్ఞాపికలది ప్రత్యేక స్థానం

## దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్

**హైదరాబాద్, అక్టోబర్ 8 (నిఘా న్యూస్):** జ్ఞాపిక అనగానే పెంబర్తి మెమెంటోలు గుర్తొస్తాయని దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ అన్నారు. పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణ పర్యాటక కేంద్ర నోడల్ ఏజెన్సీ సెప్టెంబర్ లో జనగామ జిల్లాలోని పెంబర్తి, సిద్దిపేటలోని చంద్లాపూర్ గ్రామాలను ఉత్తమ గ్రామీణ పర్యాటక గ్రామాలుగా గుర్తించిన సందర్భంగా ఆదివారం ఎల్.ఎన్ .ధనంజయ, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ శ్రీరామ్ రాజ్ తదితర సామాజిక కార్యకర్తలతో పాటు పెంబర్తి గ్రామాన్ని సందర్శించారు. కళాకారులను కలుసుకుని కళలు, వాటి గురించి చర్చించి, కళాకారులను సత్కరించారు. కాకతీయ వంశ కాలం నుంచి పెంబర్తి హస్తకళలు, లోహపు పనులకు ప్రసిద్ధి చెందిందన్నారు. కంచు కళా వైభవానికి పుట్టినిల్లయిన వరంగల్ జిల్లా జనగాం మండలానికి చెందిన పెంబర్తి గ్రామానికి గొప్ప కళాఖండాలుగా ప్రపంచ వటంలో సుస్థిరమైన పేరు ప్రతిష్ట ఉన్నాయన్నారు. పెంబర్తి కళారూపాలు సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, గృహ అలం కరణ వస్తువులను, గుడి, బడి మొదల్కెన అనేక హస్త కళారూపాలను కళాకారులు చేతి నైపుణ్యంతో



తయారు చేస్తారు ఇత్తడి సామగ్రి, కళాఖండాలు, లోహ పనిముట్లు, రోజువారీ ఉపయోగించే వస్తువులకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఈ గ్రామంలో ఇత్తడి, కంచు వంటి రాగి మిశ్రమాలను ఉపయోగించి విగ్రహాలు, శిల్పాలు, కాస్టింగ్లను విస్తృతంగా తయారు చేస్తారు. మధ్యలో కొంతకాలం ఈ కళకు ఆదరణలేక అంతరించి పోయింది. తర్వాత నిజాం నవాబు కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించడం ఈ కళకు జీవం పోసింది. పెంబర్తి హస్తకళాకారులు తయారుచేస్తున్న షీల్డ్స్, మెమెంటోలు, వస్తువులకు ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇక్కడ తయారైన కళాత్మక వస్తువులను అమెరికా, జర్మనీ, బెల్జియం, జపాన్ దేశాలు దిగుమతి చేసుకుంటున్నాయి. నవాబ్, ఆయన పరివారం, అధికారుల అభిరుచులకు అనుగుణంగా పెంబర్తి కళాకారులు ఆకృతులు తయారు చేసేవారు. విశ్వకర్మలు కేవలం 20 శాతం మంది ఉండగా మిగతా వారు ముదిరాజ్, కుమ్మరి, రజక, తురక, మాల- మాదిగ, గౌడ, కురుమ తదితర కులాల వారు ఈ కళల తయారీలో నిమగ్నమయ్యారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ అతరించించి పోతున్న ప్రాచీన కళలను, కళాకారులను ప్రోత్సహించి వారిని వెలుగులోకి తీసుకు రావాదానికి ప్రయత్నం చేస్తూ వారికి సరియైన ఆర్థిక సహకారాన్ని, ప్రోత్సహాన్ని అందించదానికి ప్రభుత్వానికి కూడా ప్రతిపాదనలు చేస్తూంది. కళాకారులకు అనుకూలంగా పనిముట్లు సమకూర్చి మరింత మెరుగైన కళారూపాలని తీర్చి దిద్దదానికి సహకార పడి, కళను పరిరక్షిస్తూ టూరిజం మ్యాప్ లో చోటు కల్పించాలన్నారు. ఇతర సామజిక వర్గాల యువతకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా వారి ఉపాధి కల్పనకు తోడ్పడ వచ్చన్నారు. కళల పునరుజ్జీవనానికి నాంది పలుకుతూ ఈ కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ డైరెక్టర్ కె.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# జ్ఞాపిక అనగానే గుర్తొచ్చేవి పెంబర్తి మెమెంటోలు

- దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్

**మన తెలంగాణ / హైదరాబాద్ :** జ్ఞాపిక అనగానే గుర్తొచ్చేవి పెంబర్తి మెమెంటోలు అని దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మణికొండ అన్నారు. పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని గ్రామీణ పర్యాటక కేంద్ర నోడల్ ఏజెన్సీ గత నెలలో జనగామ జిల్లాలోని పెంబర్తి, సిద్దిపేటలోని చంద్లాపూర్ గ్రామాలను ఉత్తమ గ్రామీణ పర్యాటక గ్రామాలుగా గుర్తించిన సందర్భంగా ఈ మేరకు ఆదివారం ప్రొఫెసర్ వేదకుమార్ మణికొండ ఈ మేరకు ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ రామ్‌రాజ్ , ధనంజయ్య తదితర సామాజిక కార్యకర్తలతో కలిసి వేదకుమార్ పెంబర్తి గ్రామాన్ని సందర్శించి కళాకారులను కలుసుకుని కళలు వాటి గురించి చర్చించి కళాకారులను సత్కరించారు. కాకతీయ వంశ కాలం నుంచి పెంబర్తి హస్తకళలు, లోహపు పనులకు ప్రసిద్ధి చెందిందన్నారు. కంచు కళా వైభవానికి పుట్టినిల్లయిన వరంగల్ జిల్లా జనగాం మండలానికి చెందిన పెంబర్తి గ్రామానికి గొప్ప కళాఖండా



లుగా ప్రపంచ పటంలో సుస్థిరమైన పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. మరీ ముఖ్యంగా పెంబర్తి కళారూపాలు సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, గృహ అలంకరణ వస్తువులను గుడి, బడి మొదలైన అనేక హస్త కళారూపాలను కళాకారులు చేతి నైపుణ్యంతో తయారు చేస్తారన్నారు. ఇత్తడి సామగ్రి, కళాఖండాలు, లోహ పనిముట్లు రోజువారీ ఉపయోగించే వస్తువులకు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఈ గ్రామంలో ఇత్తడి కంచు వంటి రాగి మిశ్రమాలను ఉపయోగించి విగ్రహాలు, శిల్పాలు కాస్టింగ్లను విస్తృతంగా తయారు చేస్తారన్నారు. మధ్యలో కొంతకాలం ఈ కళకు ఆదరణలేక అంతరించి పోయిందని, అయితే తర్వాత నిజాం నవాబు కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించి ఈ కళకు జీవం పోశారన్నారు. పెంబర్తి హస్తకళాకారులు తయారుచేస్తున్న మెమెంటోలు, షీల్డ్‌లు, వస్తువులకు ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ లభిస్తోందన్నారు.

ఇది ఏ పరిస్థితుల్లో ఉందంటే ఇక్కడ తయారైన కళాత్మక వస్తువులను అమెరికా, జర్మనీ, బెల్జి యం, జపాన్ దేశాలు దిగుమతి చేసుకుంటున్నాయని, నవాబ్, ఆయన పరివారం, అధికారుల అభిరుచలకు అనుగుణంగా పెంబర్తి కళాకారులు ఆకృతులు తయారు చేసేవారన్నారు. విశ్వకర్మలు కేవలం 20 శాతం మంది ఉండగా మిగతా వారు ముదిరాజ్, కుమ్మరి, రజక, తురక, మాల మా దిగ, గౌడ, కురుమ తదితర కులాల వారు ఈ కళల తయారీలో నిమగ్నమయ్యారని వేదకుమార్ గుర్తు చేశారు. అతరించించి పోతున్న ప్రాచీన కళలను, కళాకారులను ప్రోత్సహించి వారిని వెలుగులోకి తీసుకు రావాదానికి తమ ప్రయత్నం చేస్తూ వారికి సరియైన ఆర్థిక సహకారాన్ని, ప్రోత్సాహా న్ని అందించడానికి తమ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తుందన్నారు. కళాకారులకు అనుకూలంగా పనిముట్లు సమకూర్చి మరింత మెరుగైన కళారూపాలని తీ ర్చిదిద్దదానికి , కళను పరిరక్షిస్తూ టూరి జం మ్యాప్‌లో చోటు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇతర సామాజిక వర్గాల యువతకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా వారి ఉపాధి కల్పనకు తోడ్పడ వచ్చునని ఆయన అన్నారు. కళల పునరుజ్జీవనానికి నాంది పలుకుతూ ఈ కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తో పాటు ప్రజలు కూడా ముందుకు రావాలని వేదకుమార్ మణికొండ అన్నారు.